RNI NO. TELTEL/2022/83470
manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి

## ఓటేశాం.. వెళ్లొస్తాం!.. తెలంగాణ బాటపట్టిన ప్రజలు

**అమరావతి,మనసాక్షి:** సొంత ఊరిలో ఓట్లేసిన ప్రజలు సాయంత్రానికి తిరిగి తెలంగాణ బాటపట్టారు. కార్లు, బస్సులు.. ఏ వాహనం దొరికితే అది పట్టుకొని హైదరాబాద్‌కు బయల్దేరారు. హైదరాబాద్ వైపు వచ్చే రహదారుల్లో సోమవారం సాయంత్రం 5 గంటల దాటాక ఒక్కసారిగా రద్దీ పెరిగింది. ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు టోల్‌గేట్ వద్ద సాధారణంగా 24 గంటల వ్యవధిలో 20 వేలకు పైగా వాహనాలు హైదరాబాద్ వైపు వెళుతుంటాయి. సోమవారం మాత్రం సాయంత్రం 6.30 గంటలకు వీటి సంఖ్య 35 వేలకు పైగా చేరింది. రద్దీ అంతకంతకు పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సుమారు 6 లక్షల మంది తెలంగాణ నుంచి వచ్చినట్లు అంచనా.



నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :230 | మంగళవారం 14 మే 2024 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in



## ఈడీ ఛార్జిషీట్‌పై నేడు విచారణ

**దిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితపై ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకొనే అంశంపై ఇక్కడి రౌజ్ అవెన్యూ కోర్టు మంగళవారం విచారించనుంది.**

**దిల్లీ,మనసాక్షి:** దిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితపై ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకొనే అంశంపై ఇక్కడి రౌజ్ అవెన్యూ కోర్టు మంగళవారం విచారించనుంది. న్యాయమూర్తి కావేరీ బవేజా సోమవారమే దీనిపై విచారణ చేపట్టాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల మంగళవారానికి వాయిదావేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కవితపై ఈనెల 10న 200 పేజీల ఛార్జిషీట్ దాఖలుచేసింది. అందులో గోవా ఆప్ అసెంబ్లీ ప్రచార వ్యవహారాలు చూసిన చారియట్ ప్రొడక్షన్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగులు దామోదర్ శర్మ, ప్రిన్స్‌కుమార్, చన్‌ప్రీత్ సింగ్‌తోపాటు, ఇండియా ఎహెడ్ వార్తా ఛానల్ మాజీ ఉద్యోగి అర్విందసింగ్‌లనూ నిందితులుగా చేర్చింది.



2 లో

| లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతాలు ఇలా.. | | |
|---|---|---|
| నియోజకవర్గం | 2019 | 2024 |
| భువనగిరి | 74.49 | 76.47 |
| ఖమ్మం | 62.77 | 75.19 |
| జహీరాబాద్ | 69.70 | 74.54 |
| మెదక్ | 71.75 | 74.38 |
| నల్గొండ | 74.15 | 73.78 |
| ఆదిలాబాద్ | 71.42 | 72.96 |
| కరీంనగర్ | 69.52 | 72.33 |
| మహబూబ్‌నగర్ | 65.39 | 71.54 |
| నిజామాబాద్ | 68.44 | 71.50 |
| మహబూబాబాద్ | 75.30 | 70.68 |
| నాగర్‌కర్నూల్ | 62.33 | 68.86 |
| వరంగల్ | 63.70 | 68.29 |
| పెద్దపల్లి | 65.69 | 67.88 |
| చేవెళ్ల | 53.25 | 55.45 |
| మల్కాజిగిరి | 49.63 | 50.12 |
| సికింద్రాబాద్ | 46.50 | 48.11 |
| హైదరాబాద్ | 44.84 | 46.08 |
| మొత్తం | 64.32 | 64.93 |

# తెలంగాణలో పోలింగ్

# 64.93%

రాష్ట్రంలో సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు పోటెత్తారు. మొత్తం 64.93 శాతం పోలింగ్ నమోదైంది. ఓటర్లు చూపిన ఉత్సాహంతో 2019 లోక్‌సభ ఎన్నికలను మించి ఓట్లు పోలయ్యాయి.

- అత్యధికంగా భువనగిరిలో 76.47%
- అత్యల్పంగా హైదరాబాద్‌లో 46.08%
- చెదురుమదురు ఘటనలు మినహా లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతం
- సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో 50.34 శాతం

**తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్..!**

**ఏపీలో రబ్బర్ బుల్లెట్లు, రాళ్ల దాడులు**

మస్యాత్మక ప్రాంతాల్లో ఐదు గంటలకు ముగిసిన పోలింగ్

## మొబైల్ టిఫిన్ సెంటర్‌ను ఢీకొన్న బస్సు

### ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

**జనగామ,మనసాక్షి:** జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మొబైల్ టిఫిన్ సెంటర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..రఘునాథపల్లిలో నేషనల్ హైవేపై హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో మొబైల్ టిఫిన్ సెంటర్‌ను అతివేగంతో వచ్చిన ఆర్టీసీ గరుడ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో అక్కడే టిఫిన్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులు స్పాట్‌లోనే మృతి చెందారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.







## ఎపిలో ఊహించని ఫలితాలు రాబోతున్నాయి

**ఓటమి భయంతోనే వైకాపా దాడులకు తెగింపు**
**టిడిపి శ్రేణులు ధీటుగా అడ్డుకున్నాయి**
**మీడియాతో చిట్‌చాట్‌లో చంద్రబాబు**

**అమరావతి,మనసాక్షి:**ఎపిలో ఇప్పుడు ఊహించని ఫలితాలు ఈసారి చూడబోతున్నామని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ప్రజా స్ఫూర్తితో వైసీపీ కుట్రలు ఎక్కడికక్కడ భగ్నం చేశామన్నారు. ఓటమి భయంతో అధికార వైసీపీ నేతలు ఎన్నికల వేళా కుట్రలు పన్నుతూ వచ్చారని మండిపడ్డారు. రాష్ట్రాన్నికాపాడుకోవాలనే కసి ప్రతీ ఓటర్‌లోనూ కనిపించిందని వివరించారు. ఓటమి భయంతో హింసకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికల కోసం ఉదయం 7 గంటల నుంచే మొదలైన పోలింగ్ సాయంత్రం 6గంటలకు ముగిసింది. ఏపీలో 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాల కోసం ఈ ఎన్నికలు జరిగాయి. పలు నియోజకవర్గాల్లో కీలక నేతల మధ్య గట్టి పోటీ కొనసాగింది. ఈ నేపథ్యంలో చంద్రబాబునాయుడు స్పందించారు. మీడియాతో చంద్రబాబు చిట్ చాట్ చేశారు. పుంగునూరులో ఏజెంట్ల కిడ్నప్‌తో మొదలు



పెట్టి, మాచర్ల, తాడిపత్రి, నరసారావుపేట, గురజాల పెనమలూరు ఇలా రాష్ట్ర వ్యాప్తంగా హింసను ప్రేరేపించి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేశారని .. కానీ తెలుగుదేశం శ్రేణులు ఎక్కడికక్కడ ధీటుగా ఎదుర్కోవటంతో వారి ఆటలు సాగలేదని చంద్రబాబు పేర్కొన్నారు. కాగా.. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉండవల్లి నివాసానికి చంద్రబాబు బయలుదేరారు.

## తుది గణాంకాలు నేడు

**తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**



పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. “అక్కడక్కడా చిన్నచిన్న సంఘటనలు జరిగినట్లు సమాచారం అందింది. రీ పోలింగ్ నిర్వహించాల్సిన అంశంపై ప్రస్తుతానికి ఎక్కడా.. ఎలాంటి సమాచారం లేదు. ఈ విషయంపై మంగళవారం ఉదయం స్పష్టత వస్తుంది. ఈవీఎంలు, రికార్డులు స్ట్రాంగ్ రూమ్స్‌కు చేరిన తరవాత మంగళవారానికి తుది గణాంకాలు వస్తాయి. అప్పుడు ఏయే నియోజకవర్గాల్లో ఎంత శాతం ఓటింగ్ నమోదు అయిందన్నది స్పష్టంగా తెలుస్తుంది.

## ముంబైలో ఈదురుగాలుల బీభత్సం

### హోర్డింగ్ కూలి ముగ్గురు దుర్మరణం

2 లో

# బిఆర్ఎస్ కార్యకర్తల కృషి అమోఘం

**పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా కృషి చేశారు**

**అభినందనలు తెలిపిన కెటిఆర్, హరీష్ రావు**

**హైదరాబాద్,మనసాక్షి:** లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీకి అద్భుతమైన ఫలితాలు వస్తాయని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన అనంతరం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్లు,తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించిన క్షేత్రస్థాయి పార్టీ శ్రేణులు అందరికీ కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు. ఎదురుదెబ్బలు ఎన్ని కొట్టావన్నది కాకుండా.. ఇప్పటి పరిస్థితుల్లో ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నా.... ఆ సవాళ్లను ఎదుర్కొనీ తిరిగి నిలబడి పోరాటం చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత తిరిగి బలంగా నిలబడి కొట్లాడటం ఆషామాషి వ్యవహారం కాదని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతమైన నిబద్ధతతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంట నడిచి, ఈ ఎన్నికల్లో ప్రజామోదం కోసం కొట్లాడిన తీరు అద్భుతమని అన్నారు. గత ఐదు నెలలుగా సామాజిక మాధ్యమాల్లో పార్టీ కోసం పని చేసిన, ప్రతి ఒక్క సోషల్ మీడియా వారియర్‌కి కేటీఆర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మ పార్టీ సోషల్ మీడియా వారియర్లు, కార్యకర్తలకు ఇతర పార్టీల మాదిరిగా ఏలాంటి చెల్లింపులు చేయకుండా పార్టీ మీద, తెలంగాణ మీద ప్రేమతో పనిచేశారని కొనియాడారు. కేవలం తెలంగాణ మీద ఉన్న ప్రేమ, కేసీఆర్‌పైన ఉన్న అచంచలమైన విశ్వాసంతో తమ పార్టీ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో తమ వాణిని బలంగా వినిపించి, అద్భుతంగా కొట్లాడారని తెలిపారు. తమ పార్టీ శ్రేణులు చేసిన ఈ పోరాటం.. ఈ ఎన్నికల్లో గొప్ప ఫలితాలను




ఇస్తుందని ఆశిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు నిర్విరామంగా పనిచేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణలో పోలింగ్ 64.93%

హైదరాబాద్: రాష్ట్రంలో సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు పోటెత్తారు. మొత్తం 64.93 శాతం పోలింగ్ నమోదైంది. ఓటర్లు చూపిన ఉత్సాహంతో 2019 లోక్‌సభ ఎన్నికలను మించి ఓట్లు పోలయ్యాయి. మంగళవారానికి తుది గణాంకాలు వెల్లడైతే ఈ పోలింగ్ శాతం మరింత పెరగనుంది. అక్కడక్కడా స్వల్ప సంఘటనలు మినహా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ కొంత తక్కువగా నమోదైంది. అసెంబ్లీ ఎన్నికల్లో 71.34 శాతం ఓటింగ్ జరిగింది. సాధారణ ఎన్నికల నాలుగో విడతలో భాగంగా తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరిగింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక కూడా పూర్తయింది. కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ఆదిలాబాద్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, ఖమ్మం నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది. మిగిలిన 106 సెగ్మెంట్లలో 6 గంటల వరకు కొనసాగింది. సమయం ముగిసే సమయానికి వరుసలో నిలబడిన వారందరికీ అధికారులు ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. గిరిజన గూడేలు, తండాల్లో కూడా పోలింగ్ బాగా జరిగిందని అధికారులు చెబుతున్నారు. అర్ధరాత్రి సమయానికి అందిన సమాచారం ప్రకారం 64.93 శాతం నమోదైంది. అత్యధికంగా భువనగిరిలో 76.47 శాతంగా అత్యల్పంగా హైదరాబాద్‌లో 46.08గా ఉంది. పది నియోజకవర్గాల్లో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. 2019లో కేవలం ఐదు నియోజకవర్గాల్లోనే 70 శాతం పోలింగ్ దాటడం గమనార్హం. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో 50.34 శాతం పోలింగ్ నమోదైంది.

**రాష్ట్రంలో కొన్నిచోట్ల..**

హైదరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద భాజపా అభ్యర్థి మాధవీలత ఓ ఓటరు నకాబ్‌ను తీయించి చూడటంపై వచ్చిన ఫిర్యాదుతో ఆమెపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఒక్క హైదరాబాద్ నగరంలో కొన్ని చోట్ల చెదురుమదురు సంఘటనలు జరిగాయి. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గం కోరుట్ల పరిధిలోని వేములకుర్తి పోలింగ్ కేంద్రంలో ఓ యువకుడు సెల్ఫీ తీసుకోవటాన్ని వెబ్‌కాస్టింగ్ ద్వారా అధికారులు గుర్తించారు. వారు సమాచారం ఇవ్వటంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. జగిత్యాల మండలంలోని చిన్న కాలువాయి గ్రామంలో 110 మంది ఓటర్లు ఉండగా నూరు శాతం ఓటింగ్ నమోదైంది.మహబూబాబాద్ జిల్లా బయ్యారం వెంకట్రాంపురం 26వ పోలింగ్ కేంద్రంలో ఈవీఎంపై కాంగ్రెస్ గుర్తు దగ్గర గుర్తుతెలియని వ్యక్తులు ఇంకు పెట్టారు. భారాస ఏజెంట్ అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో పోలింగ్ నిలిపివేసి మరో ఈవీఎంను ఏర్పాటు చేసి కొనసాగించారు.

జనగామ జిల్లా ధర్మకంచ బాలికల ఉన్నత పాఠశాలలో 263 పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలింగ్ సరళిని పరిశీలించేందుకు యువజన కాంగ్రెస్ నేత కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి రాగా.. భారాస నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరుపక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అదే సమయానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అక్కడికి చేరుకోవడంతో వేడి మరింత పెరిగింది. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు.

వరంగల్ జిల్లా సంగెం మండలం ఎల్గూరుస్టేషన్‌లోని 211 పోలింగ్ కేంద్రంలో ఓటు వేసి ఓ యువకుడు ఫొటో తీసి వాట్సప్ స్టేటస్ పెట్టుకున్నారు. అది వైరల్ కావడంతో ఆ యువకుడిపై చర్యలు తీసుకోవాలని భారాస నాయకులు డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పోలింగ్ సిబ్బంది పేర్కొన్నారు.

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం వేములతండాలో బానోత్ బాల కిషన్ అనే యువకుడు ఓటు వేసి వీవీప్యాట్‌లో కనిపించే పార్టీ గుర్తును ఫొటో తీసి వాట్సప్ స్టేటస్ పెట్టుకున్నారు. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో ప్రత్యక్షమయ్యాయి. ఇదే విషయమై భారాస, కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి విచారణ చేపట్టారు.

వరంగల్ పశ్చిమ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధి రహమత్‌నగర్‌లోని 164 పోలింగ్ బూత్‌లో ఈవీఎం బటన్‌ను ఓటరు ఒకరు గట్టిగా నొక్కడంతో అది పనిచేయకుండా పోయింది. రెండు గంటల పాటు పోలింగ్ నిలిచిపోయింది.

**ఉదయం నుంచే పోలింగ్...**

ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటర్లు పెద్ద సంఖ్యలో క్యూలలో వేచి ఉన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు 9.48 శాతం పోలింగ్ నమోదు అయింది. 11 గంటలకు 24.35, మధ్యాహ్నం ఒంటిగంటకు 40.38, మూడు గంటలకు 52.34 శాతానికి చేరుకొని తరువాత నెమ్మదించింది. కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కుటుంబ సభ్యులతో కలిసి ఎస్.ఆర్.నగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. సినీ ప్రముఖులు ఎక్కువ మంది నగరంలోని ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్, జూబ్లీహిల్స్ క్లబ్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్, ఓబుల్‌రెడ్డి స్కూల్స్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**రాజధానిలో అంతంతే...**

రాజధానిలో సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజకవర్గాల్లో 50 శాతం కూడా పోలింగ్ నమోదు కాలేదు. మల్కాజిగిరి, చేవెళ్లలలో 50 శాతం దాటింది. రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల్లో నమోదైన పోలింగ్ శాతాలతో పోల్చి చూస్తే ఇక్కడ భారీగా నమోదు కానట్లే. సోమవారం ఉదయం నుంచి మహానగరంలో వందల పోలింగ్ బూత్‌లు ఖాళీగానే దర్శనమిచ్చాయి. ఉదయం 7కే పోలింగ్ మొదలైనా చాలా కాలనీల్లో 9 వరకు ఓటర్లు బూత్‌ల వైపు కన్నెత్తి చూడలేదు. కొన్నిచోట్ల ఉదయం వాకింగ్‌కు వెళ్లినవారు అటుగా వెళ్లి ఓటేసి ఇళ్లకు వెళ్లిపోయారు. హైదరాబాద్ నియోజకవర్గంలో మధ్యాహ్నం 2 గంటల వరకు 20 శాతమే పోలింగ్ నమోదైంది. చార్మినార్, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పుర సెగ్మెంట్లలో కొందరు యువకులు, పార్టీల కార్యకర్తలు.. ఓటర్ల ఇళ్లకు వెళ్లి తలుపులు తట్టి మరీ ఓటేసేందుకు రావాలని కోరారు.

**మొరాయించిన ఈవీఎంలు**

రాష్ట్రంలోని పలు కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి. కనెక్షన్లు సరిగా ఇవ్వకపోవడం తదితర సమస్యలతో కొన్నిచోట్ల
పోలింగ్ కొంత ఆలస్యంగా ప్రారంభమైంది. ఇదే ఇబ్బందితో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కూడా ఓటేయడానికి కొంత సేపు నిరీక్షించాల్సి వచ్చింది. తమ ప్రాంతాల సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా పలు గ్రామాల ప్రజలు ఓటింగ్‌ను బహిష్కరించగా అధికారులు నచ్చజెప్పటంతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లారు.



# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్..!

**ఏపీలో రబ్బర్ బుల్లెట్లు, రాళ్ల దాడులు**

**మన్యాత్మక ప్రాంతాల్లో ఐదు గంటలకు ముగిసిన పోలింగ్**

**మన సాక్షి , పొలిటికల్ బ్యూరో :**

తెలుగు రాష్ట్రాల్లో నాలుగవ విడత పార్లమెంటు పోలింగ్ ముగిసింది. తెలంగాణలో పార్లమెంట్ పోలింగ్ ముగియగా ఆంధ్రప్రదేశ్ లో పార్లమెంట్ తో పాటు శాసనసభ ఎన్నికల పోలింగ్ కూడా ముగిసింది. తెలంగాణలో ఒకటి, రెండు చిన్న వివాదాలు మినహా ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. ఏపీలో మాత్రం అనేకచోట్ల పెద్ద ఎత్తున వివాదాలు చోటు చేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో పల్నాడు జిల్లా నరసరావుపేటలో వైసీపీ అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై టిడిపి వర్గీయులు రాళ్ల దాడి చేయడంతో టిడిపి కార్యకర్తలను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఆ క్రమంలో రబ్బర్ బుల్లెట్లను పోలీసులు ప్రయోగించారు. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం బెట్టి పాలెం పోలింగ్ కేంద్రంలో వివాదం జరిగి టిడిపి కార్యకర్తలు ఈవీఎంలను ధ్వంసం చేశారు. దాంతో బెట్టి పాలెంలో ఐదు గంటలకే పోలింగ్ నిలిచిపోయింది. బాపట్లలో గవినివారి పాలెం లో టిడిపి వైసిపి కార్యకర్తలు నడుమ ఘర్షణ జరిగింది. టిడిపి అభ్యర్థి కొండయ్య వాహనంపై రాళ్లదాడి చేశారు. దాంతో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఇక్కడ టిడిపి కార్యకర్తలు వైసిపి కార్యకర్తలు ఒకరిపై ఒకరు రాళ్ల దాడి చేసుకున్నారు. తెలంగాణలోని హైదరాబాదులో గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ పై కేసు నమోదు అయింది. అధికారితో దురుసుగా ప్రవర్తించినట్లు ఫిర్యాదు అందడంతో మంగళ్ హాట్ పిఎస్ లో ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు.

**6 గంటలకు ముగిసిన పోలింగ్ :**

తెలుగు రాష్ట్రాలలో ఉదయం 6 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఉదయమే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలంగాణలో సాయంత్రం 6 గంటల వరకు 61.16% పోలింగ్ నమోదయింది. జహీరాబాద్ 63. 96 అత్యధికంగా పోలింగ్ కాగా హైదరాబాదులో 29.47% అత్యల్పంగా పోలింగ్ నమోదయింది. ఆంధ్రప్రదేశ్ లో సాయంత్రం 6 గంటలకు 75% పోలింగ్ నమోదు కాగా చిత్తూరు జిల్లాలో అత్యధికంగా 74% అల్లూరి జిల్లాలో అత్యల్పంగా 55 శాతం పోలింగ్ నమోదయింది. పోలింగ్ బూత్ లోకి వచ్చిన వారందరికీ ఓటు హక్కు కల్పించడం వల్ల మరికొంత పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది.

# ఎన్నికల సంస్కరణలు తక్షణావశ్యకం !

దేశవ్యాప్తంగా నాలుగోవిడత ఎన్నికలు ఉత్సాహంగా సాగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంట్ ఎన్నికలతో పాటు, ఎపిలో అసెంబ్లీ ఎన్నికలకు ఓటేసేందుకు ప్రజలు బారులు తీరారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రజలు ఓటేసేందుకు సొంతూళ్లకు వెళ్లడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. అయినా ఓటర్లు ఇంకా ఇల్లు విడిచి బయటకు రావాడానికి వెనకాడడం సహించరాని నేరంగా పరిగణించాలి. ఓటర్లు అంతా నూటికినూరు శాతం కాకున్నా కనీసం 90శాతం మంది ఓటేస్తేనే ప్రజల పూర్తి అభిప్రాయం తెలుస్తుంది. ఇందుకోసం కఠిన చట్టాలను తీసుకుని రావాలి. ఓటేయడం ఖచ్చితం చేయాల్సిన ఆగత్యం వరుస ఎన్నికల్లో ఓటింగ్ శాతాలను బట్టి తెలుస్తోంది. ఇప్పటికే మూడుదశల్లో ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికల్లో కూడా 70శాతం పోలింగ్ కూడా నమోదు కాలేదు. నాలుగో విడత కూడా మందకొడిగానే పూర్తి కావచ్చింది. ప్రజలు ఎవరికి అధికారం కట్టబెట్టాలో తీర్పునిచ్చారు. మరో మూడు విడుతల్లో జూన్ 1 వరకు ఎన్నికలు జరుగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెల్లడితో ఎవరు అధికారంలోకి రాబోతున్నారో తేలనుంది. ఈ మూడు విడతల్లో అయినా మరింత ఉత్సాహంగా ఓటేసేలా ప్రజలు ముందుకు రావాలి. ఇకపోతే ఎన్నికల చట్టంలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఇన్నేళ్లుగా వస్తున్న ఓట్ల పండగలను బట్టి గమనించవచ్చు. ప్రధానంగా పటిష్టమైన ఓటురాకార్డు..పర్మినెంట్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలి. మనిషి మరణించేవారకు ఓటును ఆధార్, పాన్‌లాగా దాచుకునేలా పటిష్టం చేయాలి. అలాగే ఓటు వేయడం అన్నది విధిగా చేయాలి. ఇంట్లో కూర్చుని ఓటేయకపోవడాన్ని నేరంగా పరిగణించాలి. ఈ రెండూ చేస్తే కొంత మార్పు రావచ్చు. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రలోభాలను అరికట్టాలి. డబ్బుల పంపిణీ, గిఫ్టుల పంపిణీ చేస్తే పార్టీల గుర్తు రద్దు చేసేలా చేయాలి. అట్టహాసంగా సభలు పెట్టే దానిని కూడా నియంత్రించాలి. సోషల్ మీడియా, టివి రంగం అందుబాటులోకి వచ్చింది కనుక ప్రచారం పరిమితం చేయాలి. జనాలను అదేపనిగా లక్షల సంఖ్యలో తరలించి భారీ బహిరంగ సభలను నిర్వహించే పద్దతిని నిర్మూలించగలగాలి. ఎన్నికలను రాజకీయ పార్టీలు ఖరీదైనవిగా చేస్తూ పోతున్నాయి. సామాన్యులు పోటీ చేయకుండా అడ్డుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నేరస్థులు, గుండాలు, డబ్బున్న వారు మాత్రమే పోటీ చేయగలుగుతున్నారు. ఇకపోతే జనాభా నియంత్రణ కూడా ఇందులో జోడించాలి. అత్యధిక మందిని కంటున్న వారిపై ఆంక్షలు పెట్టాలి. అలాంటివారు పోటీచేయకుండా, ఓటేయకుండా చేయాలి. ఎన్నికల సంస్కరణలపై కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వం చర్చించాలి. పటిష్టమైన ఎన్నికల విధానం రావాలి. అలా వచ్చిన తరవాత ఎన్నికైన వారు ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకునేలా మన వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఈ క్రమంలో ఇప్పటికైనా పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యయుతంగా చర్చలకు అవకాశం రావాలి. ప్రధానంగా కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. కేంద్ర,రాష్ట్రాల్లో ఏ పార్టీ ప్రభుత్వాలు ఉన్నా ప్రజాస్వామ్యం దెబ్బతినరాదు. ప్రజల తీర్పును అపహాస్యం చేయరాదు. ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాపాడడంతో పాటు సంబంధాలను బలపర్చాలి. కేంద్ర,రాష్ట్ర సంబంధాలు, సమాఖ్య వ్యవస్థపై జరుగుతున్న దాడి, గవర్నర్ వ్యవస్థ ద్వారా కేంద్రం పెత్తనం చెలాయించేలా చేస్తున్న ప్రయత్నాల ను అడ్డుకునేలా చట్టాలు రావాలి. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఈ అంశాలపై చర్చ చేయాలి. ప్రాంతీయపార్టీలు ఇవే అంశాలపై ఆందోళన చెందుతున్నాయి. దీనిపై ఉమ్మడిగా పోరాడాలన్న ప్రయత్నాలు వ్యక్తం అవుతున్నా సంఘటితం కాలేకపోతున్నాయి. ప్రాంతీయ పార్టీల మధ్య సంఘటితం కావాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సిఎంలు ఏకాభి ప్రాయానికి రావాల్సి ఉంది. నిజానికి గవర్నర్ వ్యవస్థను కాంగ్రెస్ బాగా భ్రష్టు పట్టించింది. దీనిని రద్దు చేయాలన్న అభిప్రాయం ఉంది. రాజకీయపార్టీలు ముందుగా ఈ విషయంలో చర్చచేయాల్సి ఉంది. మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలుగా విభజించారు. పంచాయత్‌రాజ్ చట్టం ఆమోదించిన తర్వాత, స్థానిక స్వపరిపాలన సంస్థలకు హక్కులు ఇవ్వబడ్డాయి. వాటికి అధికారాలు కేటాయించబడ్డాయి. గ్రామాలు అభివృద్ధి చెందాలి. గ్రామాల అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుంది. దేశంలోని గ్రామాలు, రాష్ట్రాల అధికారాలను నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న తీరు సరికాదు. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. కేంద్రం తరచూ రాజ్యాంగం నిర్వచించిన అధికార పరిధిని ఉల్లంఘిస్తోంది. కేంద్ర తన పరిధిని విస్తరించే క్రమంలో రాష్ట్రాల అధికారాలను ఆక్రమించాలని చూస్తోంది. ఇది కాంగ్రెస్ హయాంలోనూ జరిగింది. ఇప్పుడు మోడీ హయాంలో నిత్యం జరుగుతోంది. నిజానికి కేంద్ర, రాష్ట్ర సంబంధాలు బలహీనపడ్డాయి. అందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రభుత్వమే కారణమని చెప్పుకోవాలి. రాజ్యకాంక్ష విస్తరణతో రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు. జాతీయ విధానాలను తుంగలో తొక్కారు. రాష్ట్రాలన్ని కలిస్తేనే దేశం అవుతుంది. అలాంటి రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రతి దానికీ బిచ్చం ఎత్తుకునేలా పరిస్థితి తీసుకుని వచ్చారు. అలాగే రాష్ట్రాలు, స్థానిక సంస్థలను లొంగదీసుకునే ఉద్దేశ్యంతో వాటిని నిర్వీర్యం చేస్తున్నారు. కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకి రావాల్సిన నిధులు సక్రమంగా విడుదల కావాలి. ఏ పనులకు కేటాయించిన నిధులు అవి పూర్తి చేసేలా చూడాలి. రానున్న కొత్త ప్రభుత్వం రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని పార్లమెంట్ వేదికగా అన్ని అంశాలు చర్చించాలి. రాష్ట్రాలు లేవనెత్తే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పార్లమెంటులో చట్టాలను ఎటువంటి చర్చ లేకుండా ఆమోదించుకుంటున్న తీరు గత పదేళ్లుగా చూస్తున్నాం. ప్రతిపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాల్లో రాజ్‌భవన్ ద్వారా సమాంతర ప్రభుత్వాన్ని నడపాలని చూసారు. ఇలా ప్రతి అంశాన్ని చర్చించి అందుకు అనుగుణంగా మన ఎన్నికల సంఘాన్ని ,రాజ్యాంగాన్ని బలోపేతం చేసి భారత ప్రజాస్వామ్యాన్ని ఆదర్శంగా నిలపాలి.

# ముంబైలో ఈదురుగాలుల బీభత్సం
# హోర్డింగ్ కూలి ముగ్గురు దుర్మరణం

**ముంబై:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో సోమవారం సాయంత్రం భారీ ఈదురుగాలులు పెను బీభత్సం సృష్టించాయి. తేలికపాటి వర్షంతో పాటు బలమైన గాలులు వీచడంతో ఘట్కోపార్ ప్రాంతంలో భారీ హోర్డింగ్ పేకమూడలా కుప్పకూలి నలుగురు దుర్మరణం పాలయ్యారు. సుమారు 57 మంది గాయపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగి తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. హోర్డింగ్ కింద సుమారు 100 మంది చిక్కుకుని ఉంటారని అంచనా వేస్తున్నారు. ఘట్కోపార్ ప్రాంతంలో భారీ బిల్‌బోర్డ్ కుప్పకూలి పెనువిపత్తు సంభవించిన ఈ ఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్టు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తెలిపారు. 'బిల్‌బోర్డ్ కింద చిక్కుకున్న 47 మందిని ఇంతవరకూ సురక్షితంగా బయటకు తెచ్చాం. యుద్ధప్రాతిపదికన ముంబై పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్, డిజాస్టర్ మేనేజిమెంట్ సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ఘటనపై అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించాం' అని ఫడ్నవిస్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు.బృహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భూషణ్ గగ్రాని ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియజేస్తూ, ఎన్‌డీఆర్‌ఎఫ్ టీమ్‌ను కూడా రంగంలోకి దింపామని, గ్యాస్ కట్టర్లను కూడా ఘటనా స్థలికి పంపామని చెప్పారు. హోర్డింగ్ కుప్పకూలిన ఘటనపై రైల్వే అండ్ అడ్వర్‌టైజ్‌మెంట్ కంపెనీ ఎగో మీడియాపై డిజాస్టర్ మేనేజిమెంట్ యాక్ట్ కింద బీఎంసీ ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. కాగా, క్షతగాత్రులను తక్షణ చికిత్స కోసం రాజావాడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పన్నుల భారంతో ఆర్థికమాంద్యం

**న్యూఢిల్లీ:** యుద్దాలు, అంతర్జాతీయ పరిణమాల కారణంగా చమురు, సహజవాయువుల ధరలు విపరీతంగగా పెంచుతూ పోవడం వల్ల దేశంలో తయారీరంగం కుదేలయ్యింది. అలాగే ధరల పెరుగుదలకు కారణమయ్యింది. ఈ ధరలపై పన్నుల వసూళ్లు కూడా పెంచడంతో మరింతగా ఆర్థిక రంగం కుదేవలుతూ వస్తోంది. దీనికి పరిస్కారం కనుగొనకుండా ఆదాయ మార్గం పెరిగిందన్న ధోరణిలో కేంద్రం ఉంది. ఈ చర్యల కారణంగా ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయి. కొనుగోలు శక్తి తగ్గుతోంది. వస్తూత్పత్తి పెరుగుతున్నా మార్కెట్ లేకుండా పోతోంది. దీంతో వస్తువుల ధరలు పెరిగి సామాన్యులకు అందుబాటులోకి రాకుండా పోతున్నాయి. అందువల్ల మన పన్నుల విధానాన్ని తక్షణం సమీక్షించాల్సిఉంది. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి తగ్గట్లుగా విధానాలు ఉండాలి. నిజానికి యుద్దాల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. తరవాత ఇజ్రాయిల్ యుద్ధం కూడా ఇదే పరిస్థితిలోకి నెట్టింది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పరిణామాల కారణంగా ధరల దాడి తప్పడం లేదు. ప్రధానంగా ఆయిల్, నూనెల ధరలు ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పెట్రో,గ్యాస్ ధరలు ముమ్ముందు మరింతగా పెరిగే అవకాశాలు లేవని చెప్పలేం. మంచినూనెల సరఫరా కూడా దెబ్బ తినే అవకాశం ఉన్నందున ఇప్పటికే పామ్ ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్, సోయా నూనె, వనస్పతి ధరలు కూడా పెరగడం మొదలెట్టాయి. మనదేశ చమురు ఉత్పత్తుల వినియోగంలో 85 శాతం దిగుమతులపై ఆధారపడి జరుగుతుంది. కరోనా వలన, ఇతర కారణాల వలన చమురు ఉత్పత్తుల వినియోగం తగ్గింది. కాని పెరిగిన ధరల వలన వాటికి వెచ్చించే మొత్తం మాత్రం పెరిగింది. ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించలేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మీద పెరగలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించి వేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు.పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగు తోంది. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరు తోంది.

# ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు..!









**మిర్యాలగూడ , మే 13 మన సాక్షి :**

నల్గొండ జిల్లా కలెక్టర్ క్యూలో నిలిచి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం జరుగుతుంది. నల్గొండ జిల్లాలో పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో నల్లగొండలో ఓటు హక్కు వినియోగించుకోగా.. నల్గొండ జిల్లా కేంద్రంలోని 69 వ పోలింగ్ కేంద్రంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఓటు హక్కును వినియోగించుకున్నారు.తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నల్గొండ పట్టణంలో కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగార్జున కాలనిలోని ఎమ్. వి . ఆర్ హై స్కూల్ లో గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయన సతీమణి గుత్తా అరుంధతి ,తనయుడు గుత్తా అమిత్ రెడ్డి ,కోడలు గుత్తా అఖిల రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు .మిర్యాలగూడలో ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,ఎస్పీ యోగేష్ గౌతమ్.

**నారాయణపేట టౌన్ మే 13 మనసాక్షి :-**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత (గ్రౌండ్) పాఠశాలలో గల 130 వ పోలింగ్ కేంద్రంలో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ బూతులలో ఓటర్లకు తగిన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్పీ దంపతులు:**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ దంపతులు సోమవారం జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో గల 129 వ పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## రెండు లక్షల మెజార్టీతో గెలుస్తా: చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**శంకర్‌పల్లి: మే 13: (మన సాక్షి):**



చేవెళ్ల గడ్డపై రెండు లక్షల మెజార్టీతో గెలుస్తానని బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ కేంద్రంలో గల పోలింగ్ బూత్ లను కొండ విశ్వేశ్వర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ప్రజలంతా బిజెపికే ఓటు వేశారని నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మునిసిపల్ అధ్యక్షుడు సురేష్ యాదవ్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, యూత్ నాయకులు దండు సంతోష్ కుమార్ అజయ్ గౌడ్, సతీష్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి హేమంత్ రెడ్డి, అనిశెట్టి సురేష్, విశ్వనాథ్, దండు రామ్మోహన్, శ్రీదేవి ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**నేలకొండపల్లి, మే 13 మన సాక్షి:**





పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండలం లోని ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ దాదాపు గా పూర్తి కావొచ్చింది. గువ్వలగూడెం లోని చిన్న ఘర్షణ మినహా ప్రశాంతంగా జరిగాయి. పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు పోలింగ్ సరళి ని పరిశీలించారు. పార్టీ నాయకులను కలిసి పోలింగ్ శాతం పెంచాలని పలువురు కు సూచించారు. రాజేశ్వరపురం, మంద్రాజుపల్లి తదితర గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఖమ్మం రూరల్ ఏసీపీ తిరపతిరెడ్డి సందర్శించారు. ఎలాంటి ఘర్షణలు జరగకుండా చూడాలని ఆదేశించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం మహిళ ఆదర్శ పోలింగ్ కేంద్రంగా ఎంపిక చేశారు. కానీ అక్కడ ఏర్పాటు చేయాల్సిన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయటంలో అధికారులు విఫలమయ్యారు.మండలం లో 32 గ్రామపంచాయతీలలో 59 పోలింగ్ కేంద్రాలలో 77 శాతం పోలింగ్ శాతం జరిగింది. వయోవృద్ధులు, వికలాంగుల కోసం ఉచిత ఆటోలను ఏర్పాటు చేశారు. మండలం లో ఎన్నికలు ప్రశాంతంగా ముగియటంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు:



## వికసించే భారత్ కాదు విలపించే భారత్

**కూకట్ పల్లి, మే 13. మన సాక్షి**

సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు డివిజన్ లలో పోలింగ్ బూత్ లను సందర్శించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి. ఓటింగ్ జరుగుతున్న తీరు, పోలింగ్ సరళిని అడిగి తెలుసుకొని పలు పోలింగ్ బూత్ లను పరిశీలించి బూత్ స్థాయి నాయకులకు ఓటింగ్ శాతాన్ని పెంచడానికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ పాండు గౌడ్

**గజ్వేల్,మర్కుక్,మే,13,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో సోమవారం ఎంపీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ పాండు గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగిందని,ఓటు ప్రతి ఒక్కరి హక్కు అని,ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఆకాంక్షించారు.అలాగే బిఆర్ ఎస్ గెలుపు ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్, మురళి,మధుసూదన్, చుక్కల రాములు,బాబు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం



రాష్ట్ర పిసిసి సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి

**శంకర్‌పల్లి: మే 13: (మన సాక్షి):**

చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని రాష్ట్ర పిసిసి సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శంకర్‌పల్లి మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేసిన మండల, మున్సిపల్ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బొల్లారం వెంకటరెడ్డి, బలవంత్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి (మే 13)మన సాక్షి**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం శేరిలింగంపల్లి నియోకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ కుటుంబంతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వివేకానంద నగర్ లోని సొసైటీ ఆఫీస్ లోని పోలింగ్ కేంద్రంలో సతీమణి శ్యామలాదేవి,కుమారుడు పృథ్వీ,కోడలు భార్గవి,కార్పొరేటర్ రోజాదేవి రంగారావు కుటుంబంతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. దాన్ని వినియోగించుకోవడం మన బాధ్యతని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని శేరిలింగంపల్లి,హఫీజ్ పెట్,చందానగర్,మియాపూర్,మాదాపూర్,గచ్చిబౌలి డివిజన్ లలో ఓటింగ్ సరళిని స్థానిక కార్పొరేటర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.

## చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్



**శంకర్‌పల్లి: మే 13: (మన సాక్షి)**

: చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ కేంద్రంలోని పోలింగ్ బూత్లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం భీమ్ భరత్ మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి రెండోసారి గెలుపు పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

## ఊరుకొండ మండలంలో ప్రశాంతంగా లోక్ సభ పోలింగ్

**నాగర్కర్నూల్ జిల్లా,ఉరుకొండ న్యూస్ మే 13మన సాక్షి**



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం లోకసభ ఎన్నికల భాగంగా ఊర్కొండ మండల వివిధ గ్రామాలలో లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.ఊరుకొండ మండల కేంద్రంలో ఉన్న పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మెషిన్లు సాంకేతిక లోపం వల్ల అర్ధగంట ఆలస్యం అయింది తిరిగి మండల పోలింగ్ ఆఫీసర్ కొత్త మిషన్ ని అమర్చారు. రామ్ రెడ్డి పల్లిలో సాంకేతిక లోపం వల్ల ఈవీఎం ప్యాడ్ పనిచేయకపోవడంతో కొత్త ఈవీఎం ప్యాడ్ అమర్చారు. ఊరుకొండ మండల కేంద్రంలో ఉన్న ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రానికి సిఐ నాగార్జున ఎస్సై వీరబాబు పరిశీలించి ఎలాంటి సంఘటన జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# పరకాల మండలం నాగారంలో టెన్షన్

**వరంగల్:** తెలంగాణలో పోలింగ్ ముగిసింది. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ పక్రియ పూర్తయింది. కాగా.. పోలింగ్? రాష్ట్రమంతటా ప్రశాంతంగా జరగ్గా, కొన్నిచోట్ల మాత్రం చెదురుమదురు ఘటనలు చోటు చేసుకున్నాయి. తాజాగా.. వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్-కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ తలెత్తింది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా పరకాల మండలం నాగారంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలింగ్ సెంటర్ దగ్గర బీఆర్ఎస్-కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో.. ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అక్కడే ఉన్న పోలీసులు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను చెదరగొట్టారు. బీఆర్ఎస్ నాయకులు రత్నాకర్ రెడ్డి, నాగయ్య, గుండె వేణులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతల దాడిని నిరసిస్తూ పరకాల పోలీస్ స్టేషన్ ముందు బీఆర్ఎస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో.. పరకాల-హుజురాబాద్ ప్రధాన రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అయింది. మరోవైపు.. బీఆర్ఎస్ నేతలకు సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్నారు పోలీసులు.

# దేశంలో ప్రభుత్వ మార్పు ఖాయం...



**రాష్ట్రంలో కాంగ్రెస్ అత్యధిక ఎంపీ స్థానాలను గెలుచుకుంటుంది.**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ**

**జోగిపేటలో ఓటుహక్కు వినియోగించుకున్న మంత్రి...**

**అందోలు, మే13,మనసాక్షి**

మారుతున్న రాజకీయ పరిణామాలతో దేశంలో ప్రభుత్వ మార్పు ఖాయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం జోగిపేటలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోని 196 పోలింగ్ కేంద్రంలో తన కూతురు త్రిషతో కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో ప్రభుత్వ మార్పును దేశ ప్రజలు కోరుకుంటున్నారనడానికి నిదర్శనం ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిణామాలే కారణమన్నారు. రాష్ట్రంలో ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకొని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చినట్లుగానే దేశ ప్రజలు కూడా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వనున్నారన్నారు. ఇండియా కూటమి అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరుగ్యారంటీ పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 12 లోకసభ స్థానాలను గెలుచుకుంటుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోవడం ఖాయమన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల త్రిముఖ పోటీ ఉన్నప్పటికిని ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ తరువాతి స్థానం కోసమే బీజేపీ, బీఆర్ఎస్‌లు పోటీ పడుతున్నాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, కే.నాగరాజు, దుర్గేష్, చందర్ తో పాటు పలువురు నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# మండలంలో 82 శాతం పోలింగ్



## - ప్రశాంత వాతావరణంలో పోలింగ్

**రామసముద్రం,మే 13,మన సాక్షి:**

మండలంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో చేపట్టామని ఎన్నికల అధికారి అన్నారు.ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలం లో పోలింగ్ కేంద్రాలు వద్ద కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని ప్రతి పోలింగ్ బూతుల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరిగిందని అన్నారు. పంచాయతీ మండల కేంద్ర పరిధిలోని గల పోలింగ్ కేంద్రాల ఈ వి ఎం లు లను సంబంధిత ఎ ఆర్.ఓ లు, సెక్టార్ అధికారులు సమక్షంలో పటిష్ఠ భద్రత నడుమ వాహనాల ద్వారా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్ లలో ఈవిఎమ్స్ భద్ర పర్చడం జరిగిందని ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి అభినందనలు తెలిపారు.మండలం లో జరిగిన సార్వాత్రిక ఎన్నికలు ఎలాంటి సంఘటలు జరగకుండా ఎన్నికలకు సహకరించిన మండల ప్రజలకు తాహసీల్దార్ ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు





**ధర్మపురి మే 13,మన సాక్షి**

ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కరీంనగర్ జిల్లా లోని తీగల గుట్టపల్లి లోని 70 వ బూతులో సాదారణ పౌరునిగా క్యూలో నిలబడి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, మరియు ఎండపల్లి మండలం పాత గూడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజి ఎంపిపి పొనుగొటి శ్రీనివాస రావు (పిఎస్ఆర్) తన ఓటు హక్కును వినియోగించుకున్నారు,

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎన్ ఐ టి విద్యార్థి.



**కొడంగల్ మే 13 మన సాక్షి.**

కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం పోల్కంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల సేవ బండ తండా గ్రామానికి చెందిన నేనావత్ సంజన తండ్రి పేరు సేవ్యా నాయక్ తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి గుజరాత్ రాష్ట్రం నుండి కొడంగల్ నియోజకవర్గం పోల్కంపల్లి గ్రామంలో తన ఓటును వినియోగించుకోవడం జరిగింది. అదేవిధంగా గుజరాత్ రాష్ట్రంలో సర్దార్ వల్లభాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సూరత్ ఎన్ ఐ టి లో రెండవ సంవత్సరం చదువుకుంటుంది తన ఓటును వినియోగించడం కోసం గుజరాత్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం కొడంగల్ నియోజకవర్గం పోల్కంపల్లి గ్రామంలో తన ఓటును వినియోగించడం జరిగింది.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన లోక్ సభ ఎన్నికలు.

# జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.






**పటిష్ట భద్రత నడుమ ఈవీఎంలు లు స్ట్రాంగ్ రూమ్ కు తరలింపు.**

**నారాయణపేట టౌన్ మే 13 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లాలో లోక్ సభ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయనీ అని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ సోమవారం ప్రకటనలు తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు నారాయణపేట, కొడంగల్, మక్తల్ నియోజకవర్గం లో వివిధ పోలింగ్ కేంద్రాలను ఎస్పి సీసీ కెమెరాల ద్వారా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి, పోలింగ్ సరళిని పరిశీలిస్తూ వైర్లెస్ సెట్ ద్వారా పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు చేయడం జరిగింది. సమస్యత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర సాయుధ భద్రత బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని అని పేర్కొన్నారు. ఈవీఎం బాక్స్ లను సాయుధ పోలీస్ బలగాల ఎస్కార్ట్ తో మహబూబ్నగర్ పాలమూరు యూనివర్సిటీలో భద్రపరచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.



# కేంద్రంలో మరోసారి మోడీ ప్రభుత్వం

**రాజేంద్రనగర్ మే 11, మనసాక్షి :**

కేంద్రంలో మరోసారి మోడీ ప్రభుత్వం రాబోతుందని పలువురు బిజెపి నేతలు పేర్కొన్నారు. సోమవారం చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కొరకు అత్తాపూర్ డివిజన్ హైదగూడలో పెద్ద ఎత్తున ఓటర్లను జమ చేస్తూ ఓటింగ్ సరళిని పెంచుతూ బూతులలో బిజెపి నేతలు తిరిగారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నేతలు మాట్లాడుతూ...ఈ ఎన్నికలు భారతదేశంలో ఎన్నో కీలక మార్పులు కాబోతున్నాయని యువకులు ప్రతి ఒక్కరూ మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను చూస్తూ మోడీ కి ఓటు వేస్తామని పెద్ద ఎత్తున తరలిరావడం జరిగిందని తెలిపారు.కేంద్రం, చేవెళ్లలో బిజెపి గెలుపు ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిసి మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్,డివిజన్ ప్రెసిడెంట్ విజయ్,శ్రీకాంత్ చారి శ్యామ్ జయానంద రెడ్డి మహేష్ ధనుంజయ శివ రాజు ప్రవీణ్ రాము తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి...

**- ఓటువేసిన జిల్లా ఎస్పీ , గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి దంపతులు**

**అందోలు, మే13, మనసాక్షి:**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ దంపతులు సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 91వ పోలింగ్ కేంద్రానికి కలెక్టర్ చేరుకొని ఓటు వేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారు. కేంద్రాలలో ఓటర్లకు తగిన సదుపాయాలు కల్పించాలని ఎన్నికల అధికారులకు ఆదేశించారు. జిల్లా పరిధిలోకి వచ్చే మెదక్, జహీరాబాద్ పార్లమెంట్‌ల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగించాలని వారు సూచించారు. అందోలు నియోజకవర్గం పరిధిలోని చౌటకూరు మండలం శివ్వంపేటలోని పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి డాక్టర్ శరత్ దంపతులు సంగారెడ్డిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ నాయకులు

**మంగపేట మే 13, మన సాక్షి ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా సోమవారం మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కమలాపురం పోలింగ్ కేంద్రంలోని ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు సొసైటీ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణరావు, బీఆర్ఎస్ పార్టీ కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, మాట్లాడుతూ ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు దాన్ని వినియోగించుకోవడం మన బాధ్యతని అన్నారు. మహబూబాబాద్ (మానుకోట) ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత రెండు లక్షలు భారీ మెజార్టీతో గెలుపొందుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూతు ఇన్చార్జిలు చల్లగురువుల తిరుపతి, కదురు మల్లేష్, గంగుల శ్రీనివాస్, యాదండ్ల రాజయ్య, గుడిసేవ నాగేశ్వరరావు, వీరగాని బాలకృష్ణ, ఉన్న అనిల్ రెడ్డి, గోమాస చంద్రరావు, బిస్ సాంబయ్య, గుగ్గిళ్ళ నరసింహారావు, గాజర్ల శ్రీను, చేపల సతీష్, వంకాయల వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పురుగులమందు తాగి వ్యక్తి మృతి

**లక్షెట్టిపేట్ మే 13 (మన సాక్షి)బీ**



లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని సత్యసాయి నగర్ లో నివాసం ఉంటున్న రాథోడ్ భీంరావు (38)సంవత్సరాల వ్యక్తి ఆదివారం సాయంత్రం పంటకు కొట్టే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి సమయంలో మృతిచెందాడు. మృతుడి స్వస్థలం కొమురంభీమ్ జిల్లా కొత్తపల్లి గ్రామం గత కొన్ని సంవత్సరాల క్రితం సత్యసాయినగర్ కు చెందిన దేవిక తో వివాహం కాగా వారికి ఇద్దరు పిల్లల సంతానం.మృతుడు స్వగ్రామంలో మద్యం తాగి తిరగడంతో అక్కడి నుండి లక్షెట్టిపేటలో పనిచేసుకొని బ్రతకాలి కొన్ని సంవత్సరాల క్రితం వచ్చి కూలి పని చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మృతుడు ఇక్కడికి వచ్చాక కూడా మద్యం అలవాటు మనకపోవడంతో తరచు భార్యాభర్తల మధ్య గొడవ జరిగేది. చాలాసార్లు పెద్దమనుషులు పంచాయి పెట్టి భార్యాభర్తలు నచ్చజెప్పి మంచిగా సంసారం చేసుకోమని చెప్పేవారు. అయిన తన ప్రవర్తన మారలేదు. గత మూడు నెలల క్రితం కూడా బాగా తాగి ఇంటికి రావడంతో భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. మే ఒక్కటోవ వ తారీకున తన భార్యను కాపురానికి పంపాలని అత్తగారింటికి వెళ్లగా భార్యతో పాటు ఆమె తమ్ముళ్లు జాదవ్ శివాజీ, జాదవ్ సంతోష్, జాదవ్ శ్రీనివాస్ అనే ముగ్గురు మృతుడిపై దాడిచేసి కొట్టడంతో అప్పటినుండి ఆయన తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

మృతుడి తల్లి రాథోడ్ జంగుబాయి పిర్యాదు మేరకు ఎస్సై-2 రామయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తారని లక్షెట్టిపేట ఎస్సై పెట్టేం చంద్రకుమార్ తెలిపారు.

# నాగిరెడ్డి పేటలో 78 శాతం పోలింగ్.

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్.



**నాగిరెడ్డిపేట్,మే 13 , మనసాక్షి**

నాగిరెడ్డి పేట్ మండలంలో సోమవారం ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 78 శాతం పోలింగ్ జరిగినట్టు అధికారులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఉదయం ఏడు గంటల నుంచి బారులు తీరారు.ఆదివారం మండలంలో భారీగా అకాక వర్షం కురువడంతో, సోమవారం వాతావరణం చల్లబడటంతో ఓటర్లు ఉదయంనుంచే ఉత్సాహంగా ఓటు వేసెందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండలం లోని చీనూర్ గ్రాంలోని పోలింగ్ కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పరిశీలించారు. మండలం కేంద్రంలోని గోపాల్ పేట్ పోలింగ్ కేంద్రాన్ని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు పరిశీలించారు. మండలంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగలేవు.

# మాడ్గులలో 68.57% పోలింగ్...

**రంగారెడ్డి జిల్లా, మాడ్గుల, మే 13: మన సాక్షి :**



మాడ్గుల మండల గ్రామాలలో సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికలలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన పోలింగ్ లో మాడ్గుల మండలంలోని గ్రామాల్లోని 68.57% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలలో యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అన్ని పోలింగ్ బూతుల వద్ద 144 సెక్షన్ అమల్లో పెట్టి ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించడానికి అవురుపల్లి గ్రామానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పరిశీలకులు ఇందిరా శోభన్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి సతీమణి, ఆయన కుమార్తె హాజరై ఓటింగ్ సరళి పరిశీలించారు.

# పాము కాటుకు మహిళ మృతి

**నాగిరెడ్డిపేట్,మే 13, మన సాక్షి:-**



పాము కాటుకు మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని కన్నా రెడ్డి గ్రామంలో చోటుచేసుకుంది, స్థానిక ఎస్సై రాజు తెలిపిన విరాల ప్రకారం, కన్నా రెడ్డి గ్రామానికి చెందిన మాటూరు దీవెన (64) ఆదివారం రాత్రి వారి ఇంట్లో పూరి గుడిసె నందు పడుకొని ఉండగా పడుకున్న చోటనే రాత్రి రెండు గంటల సమయంలో దీవెనకు ఎడమ చేతి భాగంలో మంట వస్తుంది అని లేచి చూడగా రెండు గాట్లు కనిపించడంతో కుటుంబ సభ్యులు హాస్పిటల్ తీసుకుపోదామని ప్రయత్నిస్తుండగా దీవెన ఇంట్లోనే చనిపోయిందని, ఎస్సై తెలిపారు, మృతురాలి కొడుకు మాటూరు ఏసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

# జిల్లాలో 74.61 శాతం పోలింగ్

**ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ**

**విధులు నిర్వహించిన సిబ్బందికి అభినందనలు**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**



**సూర్యాపేట,మే 13,మన సాక్షి:**

జిల్లాలో లోక్ సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ కంట్రోల్ సెల్ నుండి నియోజక వర్గాల వారీగా పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని నియోజక వర్గాలలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని ప్రతి నియోజక వర్గంలో ప్రశాంతంగా ఓటింగ్ జరిగిందని అన్నారు. నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజక వర్గంలో 191843 ఓట్లు పోల్ కాగా 76.30శాతం, కోదాడ లో 184261 ఓట్లు పోల్ కాగా 75.15 శాతం, సూర్యాపేట లో 178214 ఓట్లు పోల్ కాగా 73.00 శాతం అదేవిదంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని తుంగతుర్తి అసెంబ్లీ లో 191845 ఓట్లు పోల్ కాగా 74.00 శాతం నమోదు అయ్యాయని , జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు గాను 7,46,163 మొత్తం పోల్ అయిన ఓట్లుగాను 74.61 శాతం నమోదు అయ్యిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా నియోజక వర్గాల పరిధిలోని గల పోలింగ్ కేంద్రాల ఈ వి ఎం లు లను సంబంధిత ఎ ఆర్.ఓ లు, సెక్టార్ అధికారులు సమక్షంలో పటిష్ఠ భద్రత నడుమ రూట్ల వాహనాల ద్వారా నల్గొండ, భువనగిరి లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్ లలో ఈవిఎమ్స్ భద్ర పర్చడం జరుగుతుందని ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి ఈ సందర్భంగా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు..!

**ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు**

**దుబ్బాకలో 80% పైగా పోలింగ్**

**అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు**

**దుబ్బాక, మే 13, మనసాక్షి :**









దుబ్బాక నియోజకవర్గం లో పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గంలోని 256 పోలింగ్ స్టేషన్ లలో ఒక్కొక్క పోలింగ్ స్టేషన్ కు నలుగురు అధికారులను, ఒక కానిస్టేబుల్ ను నియమించారు. పోలింగ్ అధికారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలుకల్పించారు. దుబ్బాక నియోజకవర్గం లో సుమారు 80% పైగా ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ తన సతీమణి శోభ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా చింతమడక గ్రామానికి హెలికాప్టర్లో వచ్చి ఆయన ఓటు వేశారు. కర్ర సహాయంతో పోలింగ్ బూత్ కు వచ్చిన కేసీఆర్‌ను చూసేందుకు పోలింగ్ బూత్ వద్ద ప్రజలు ఆసక్తి చూపారు. కొంత మంది సెల్ ఫోన్లతో కేసీఆర్‌ను సెల్ఫ్ ఫొటోలు తీసుకున్నారు.మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు తన సొంత గ్రామమైన దుబ్బాక నియోజకవర్గంలోని బొప్పాపూర్ గ్రామంలో తన సతీమణి మంజుల లత తో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు తన కుటుంబ సమేతంగా సిద్దిపేట పట్టణంలోని 114వ పోలింగ్ బూత్ భరత్ నగర్ లో ని ఆంబిట్స్ పాఠశాలలో ఓటును వేశారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తన సొంత గ్రామమైన దుబ్బాక మండలం పోతారం గ్రామంలో తన కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తన సొంత గ్రామం తొగుట మండలం తుక్కాపూర్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఆమనగల్లు లో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు











**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ప్రతినిధి,మే 13 మనసాక్షి:**

ఆమనగల్లు మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ వద్ద ఓటర్లు ఉదయం 7 గంటల నుంచి బారులు తీరారు. కొద్దిగా మంద కోడిగా సాగిన 11 గంటల తర్వాత ఓటింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. మండలంలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లైనా ఆమనగల్లు,జంగారెడ్డి పల్లి, మంగళపల్లి గ్రామాలలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎప్పటి కప్పుడు బందోబస్తు ఏర్పాట్లను ఆమనగల్లు సిఐ ప్రమోద్ కుమార్, ఎస్సై బలరాం నాయక్ అదనపు బలగాలతో కలిసి పరిశీలించారు. ఆమనగల్లు పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిలు హాజరై పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడి పలు సూచనలు సలహాలు అందించారు. బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి గీతా దంపతులు ఆమనగల్లు పట్టణంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని మొత్తం 31381 మంది ఓటర్లకు గాను పురుషులు 11552, మహిళలు 11127 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. మొత్తం 22,679 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.ఆమనగల్లు మండలంలో మొత్తం 72.27% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

# ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్ ప్రక్రియ





## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరిచందన దాసరి

**నల్లగొండ,మే 13, మన సాక్షి:**

నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగినట్టు నల్గొండ జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు.
సోమవారంవారం పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని 69 వ పోలింగ్ కేంద్రం చెన్నకేశవ మెమోరియల్ స్కూల్ లో క్యూ లైన్ లో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పట్టణంలోని సైంట్ ఆల్ఫాన్సీస్ పాఠశాల, జిల్లా విద్యాశిక్షణ సంస్థలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఓటర్లతో ముఖాముఖి మాట్లాడారు. ఓటు వేసేందుకు ఓటర్లు తీసుకువచ్చిన గుర్తింపు కార్డులను ,వీల్ చైర్లు, షామియానా, మెడికల్ కిట్లు,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు,తదితర సౌకర్యాలను, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యాహ్నం 3.00 గంట వరకు నల్గొండ పార్లమెంట్ పరిధిలో 59.91% పోలింగ్ నమోదైనట్లు కలెక్టర్ వెల్లడించారు .పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడంలేదని, ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతున్నదని తెలిపారు. పోలింగ్ లో మహిళలు, ట్రాన్స్ జెండర్లు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఓట్లు వేస్తున్నారని, ఇది శుభ పరిణామం అని ,ఈ విడత ఎన్నికలలో పోలింగ్ శాతం గతంతో పోలిస్తే పెరిగేందుకు అవకాశం ఉందని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు. జిల్లాలో 61 వేల మంది యువత నూతనంగా ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, వీరందరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనేక ఓటరు చైతన్య కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే అన్ని నియోజకవర్గాలలో మోడల్ పోలింగ్ కేంద్రాలతో పాటు, ఉమెన్ మేనేజెడ్ పోలింగ్ కేంద్రాలు, దివ్యంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రత్యేకించి మహిళలు యువతను ఆకట్టుకునే విధంగా సాంప్రదాయ పద్ధతిలో మోడల్ పోలింగ్ కేంద్రాలను పెళ్లిళ్లకు అలంకరించే విధంగా పందిళ్లతో కొబ్బరి ఆకులు ,మామిడి తోరణాలతో ప్రకృతి సిద్ధంగా రూపొందించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో నీడ కోసం టెంట్లు, తాగునీరు, టాయిలెట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు ,ఆశ, అంగన్వాడి కార్యకర్తల్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మధ్యాహ్నం వరకు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసులేదని, ఎక్కడైనా ఈవీఎంలు
మొరాయించినట్లయితే తమ దృష్టికి వస్తే తక్షణమే కొత్తవాటిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు ఎన్నికల పోలింగ్ ను వెబ్ క్యాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతున్నదని, దీంతో పాటు అన్ని నియోజకవర్గాలతో సహాయ రిటర్నింగ్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.అలాగే ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలు, మైక్రో అబ్జర్వర్లు, సెక్టోరల్ అధికారులు, జిల్లా అధికారులతో పోలింగ్ ను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.కాగా నల్గొండ జిల్లా కేంద్రంలో 69వ పోలింగ్ కేంద్రాన్ని వేణు మోడల్ పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేయగా కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్య వంశీ పరిశీలించారు.

## పెళ్లిరోజులకు, పుట్టినరోజులకు పరిమితమైన ఫంక్షన్ హాల్స్



**అర్వపల్లి,మే 13,మన సాక్షి:**

లక్షల రూపాయలు వెచ్చించి కట్టుకున్న ఫంక్షన్ హాల్ లో రిసార్ట్స్, మంచి రోజులు లేకపోవడంతో , పెళ్లిరోజు ,పుట్టినరోజు, కార్యక్రమాలకే పరిమితం అవుతున్నట్లు నిర్వాహకులు తెలియజేస్తున్నారు.సోమవారం యువజన కాంగ్రెస్ నాయకుడు మండల హమాలీ సంఘం ఉపాధ్యక్షుడు బైరు రాంబాబు ముదిరాజ్, సంధ్య మహిళా సంఘం నాయకురాలు, వీరి వివాహ వేడుకలను హమలి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎలాంటి శుభకరం లేకపోవడంతో ఫంక్షన్ హాల్ లో ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. మూడు నెలలపాటు ఎలాంటి శుభ కార్యక్రమాలు లేకపోవడంతో నిర్వాహకులు నిరుషా పడుతున్నారు, వివాహాదికాక్రమంలో మండల హమాలీ కార్మికులు, అధ్యక్షుడు సాయిని కృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు బైరు రాంబాబు ముదిరాజ్, కార్యదర్శి, కుమారి మహేష్, దాసరి స్వామి, పాల్గొని జంట నీ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కుమారి మల్లేష్, మాగి పరమేష్ మామిడి కిరణ్, భైరబోయిన సురేష్, బైరి నరేష్, బైరి నరసయ్య, సాయిని రాము , మామిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సైది రెడ్డి

**వేములపల్లి,మే 13, మన సాక్షి:**

మండలంలోని శెట్టిపాలెం, రావులపెంట గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను నల్గొండ బిజెపి ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి సందర్శించారు. ఓటింగ్ జరుగుతున్న సరళి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ సరళి పై సంతృప్తి వ్యక్తం చేశారు. నల్గొండ గడ్డపై కాషాయం జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు రావులపెంట గ్రామంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శీలం లింగస్వామి గౌడ్ స్థానిక నాయకులతో ఘన స్వాగతం పలికారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ,మే 13,మనసాక్షి :**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ దంపతులు స్వగ్రామం ముదిగొండ(కమలాపూర్) లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని బూత్ నెంబర్ 72 లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కువినియోగిం చుకోవాలని, ఓటు హక్కు తమ బాధ్యతగా భావించి ఓటు వేయాలని కోరారు.

## మెదక్ పార్లమెంట్ గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించిన ఎంపీ అభ్యర్థి నీలం మధు

**గజ్వేల్,మే,13,మనసాక్షి**



మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గ తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పలు పోలింగ్ సెంటర్లను సందర్శించారు. ఆయా సెంటర్లలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. తూప్రాన్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఓటింగ్ జరుగుతున్న తీరుతెన్నుల గురించి కాంగ్రెస్ పార్టీ నేతలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలని నీలం మధు పిలుపునిచ్చారు.

## విద్యుత్ సమస్యను సత్వర పరిష్కారం



### - కృతజ్ఞతలు తెలిపిన పట్టణ ప్రజలు

**దేవరకొండ,మే 13,మనసాక్షి:**

దేవరకొండ పట్టణంలోని అక్సా మస్జీద్ చిన్న దర్గా ఎదురుగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు అకస్మాత్తుగా మంటలు చెలరేగి ట్రాన్స్ ఫార్మర్ పూర్తిగా దగ్ధం అయ్యింది. ఎటువంటి నష్టం జరగకుండా వెంటనే ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ఆర్పీ వేశారు.నిఘా వర్గాల సమాచారంతో విద్యుత్ అధికారులు మరియూ సిబ్బంది వెంటనే స్పందించి నూతన ట్రాన్స్ ఫార్మర్ మరియు కాలిపోయిన విద్యుత్ తీగలను చోట నూతన తీగలతో విద్యుత్ కి ఎటువంటి అంతరాయం లేకుండా ప్రజా సమస్యను వెంటనే సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా పట్టణ ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పుట్టెడు దుఃఖంతో ఓటు హక్కు వినియోగించుకున్న భార్య భర్తలు..

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే13,(మన సాక్షి)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో తోకల గంగాధర్ తల్లి మల్లు అనే వృద్ధురాలు మృతి చెందింది అయితే అంత్యక్రియలు చేయాల్సి ఉండగా కార్యక్రమం పూర్తి చేసిన గంగాధర్, అతని భార్య ఇద్దరు వచ్చి ఓటు వేశారు.ఓటు బాధ్యతగా గుర్తించి ఓటు వేసినట్లు గంగాధర్ పేర్కొన్నారు.పుట్టెడు దుఃఖంలోనూ ఓటు వేయటంపై అధికారులు ఆయనను అభినందించారు.

## ప్రశాంత వాతావరణంలో కొనసాగినా పార్లమెంట్ ఎన్నికలు



- పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పి చందనా దీప్తి

**నల్లగొండ, మే 13 ,మన సాక్షి:**

నల్లగొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి చిన్న అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ కేంద్రంలోని చెన్నకేశవ మెమోరియల్ స్కూల్ లో ఎన్నికల నిర్వహణ పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి, విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తరువాత పోలింగ్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపు గురించి పలు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచే అని శెట్టి దూప్పలపల్లి గోదాంలో ఈవీఎంల రిసెప్షన్ కేంద్రాలను సందర్శించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన భద్రతా చర్యల పైన సంబంధిత అధికారులతో చర్చించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## సీబీఎస్‌ఈ ఫలితాలలో విశ్వం విద్యార్థుల ప్రభంజనం అందరూ పాసే..!!




**మదనపల్లి, మే 13, మన సాక్షి :**

మదనపల్లి దగ్గర అంగళ్లు మార్గంలోని విశ్వం స్కూల్ లో సీ.బీ.ఎస్.ఈ.రెండవ బ్యాచ్ విద్యార్థులు మార్చిలో రాసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు.పరీక్ష రాసిన 69 మంది విద్యార్థులు పాసై నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు.మాస్టర్ వి. కిషన్ కుమార్ రెడ్డి 93 శాతం మార్కులు సాధించి విశ్వం స్కూల్ టాపర్ గా నిలిచారు. 96 శాతం విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.వివిధ సబ్జెక్టులలో గరిష్ట మార్కులు సాధించిన విద్యార్థులు తెలుగు సబ్జెక్టు కుమారి ప్రగతి 99 మార్కులు సోషియల్ సబ్జెక్ట్ కుమారి బి. చైతన్య 98 మార్కులు ఐ.టి.సబ్జెక్ట్ కుమారి డి. హాసిని 97 మార్కులు ఇంగ్లీష్ సబ్జెక్ట్ కుమారి జి. అర్పా 93 మార్కులు గణితం సబ్జెక్ట్ మాస్టర్. వి. కిషన్ కుమార్ రెడ్డి 93 మార్కులు సైన్స్ సబ్జెక్ట్ బి. మధువన్ రెడ్డి 87 మార్కులు సాధించినట్లు విశ్వం స్కూల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంచి ఫలితాలు సాధించినందుకు విశ్వం స్కూల్ సీ.బీ.ఎస్.ఈ స్కూల్ ప్రతిష్టను ఇనుమడింప జేసినందుకు ప్రిన్సిపల్, వైస్.ప్రిన్సిపల్,అకాడమిక్ అడ్వైజర్, ఉపాధ్యాయులందరినీ ప్రశంసించారు. ప్రత్యేకంగా విద్యార్థులందరినీ అభినందించారు. తల్లిదండ్రుల కృషి, సహకారానికి కూడా ధన్యవాదాలు తెలిపారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్క పౌరుడు వినియోగించుకోవాలి



**అర్వపల్లి,మే 13,మన సాక్షి:**

భారతదేశ రాజ్యాంగం ప్రకారం ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని వారికి ఇష్టమైన అభ్యర్థులకు ఓటును నమోదు చేయాలని జాతీయ టెన్నిస్ క్రీడాకారని రేఖ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఫౌండర్ బోయినపల్లి రేఖ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అర్వపల్లి మండల పరిధిలోని అడ వేముల, లో తన ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నికైన తర్వాత ప్రజలు అభివృద్ధి సంక్షేమ వైపు ఆకర్షితులైనట్లు తెలిపారు, ఉచిత బస్సు సౌకర్యం, కరెంటు, గ్యాస్, ఆరోగ్య రక్షణ బీమా, లతోపాటు అనేక రకమైన సక్షేమ పథకాలను అందిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు దీవిస్తున్నట్లు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు తాను, తన ట్రస్ట్ రాష్ట్రవ్యాప్తంగా పనిచేసినట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే మందిర సామెల్, రాజగోపాల్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలకు ఎలాంటిదోక ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో , ఉప్పలయ్య,మంగమ్మ, నాగయ్య, ఎడవెల్లి వెంకన్న, సైదులు, రాములు, జానీ, ఈగ లోకేష్, మంజుల, కాంతమ్మ సుజాత పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పోలింగ్























# బాలీవుడ్ గుర్తించడం లేదన్న జ్యోతిక

తాజాగా 'శ్రీకాంత్' సినిమాతో ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్నారు జ్యోతిక. తెలుగు, తమిళ భాషల్లో వరుస చిత్రాల్లో నటించిన ఆమె బాలీవుడ్‌లో మాత్రం 27 ఏళ్ల తర్వాత నటించారు. 1997లో జ్యోతిక నటించిన హిందీ చిత్రం విడుదలైంది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత 'సైతాన్' అనే సినిమాతో ఈ ఏడాది బీటౌన్ ప్రేక్షకులను పలకరించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లాంగ్ గ్యాప్ రావడానికి గల కారణాన్ని వివరించారు. 'తొలి చిత్రం ఫలితంపైనే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని బలంగా నమ్ముతాను. నేను నటించిన మొదటి హిందీ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను అలరించలేకపోయింది. దీంతో నాకు అక్కడ అవకాశాలు రాలేదు. దక్షిణాదిలో నేను నటించిన ఎన్నో సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందాను. అయినా.. బాలీవుడ్ నుంచి ఒక్క ఆఫర్ కూడా రాలేదు. ప్రేక్షకులు నన్ను దక్షిణాది నటిగానే గుర్తుంచుకున్నారు. అందుకే నాకూ బాలీవుడ్ చిత్రాల్లో నటించాలని ఆసక్తి లేదు' అని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ బొల్లా జీవితం ఆధారంగా తెరకెక్కిన 'శ్రీకాంత్'లో జ్యోతిక టీచర్ పాత్రలో కనిపించారు. సూర్య హీరోగా తెరకెక్కనున్న ఓ సినిమాలో జ్యోతిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

'బెంగుళూరు డేస్' ఫేమ్ అంజలి మేనన్ ఆ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జ్యోతిక దీనిగురించి మాట్లాడుతూ సరైన స్క్రిప్ట్ కోసం చర్చలు జరుపుతున్నామన్నారు. మంచి కథ ఉంటే



# తెలుగులో కన్నా మళయాలమే బెటర్ సంయుక్త మీనన్

తెలుగు చిత్రసీమలోకి వచ్చిన కొంత కాలంలోనే విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు సంయుక్త. ప్రస్తుతం తెలుగుతోపాటు మలయాళ భాషల్లో వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్‌లో నటించాలంటే కష్టమన్నారు. 'మలయాళంతో పోలిస్తే తెలుగు సినిమాల్లో నటించాలంటే చాలా కష్టం. భాష రాకపోవడం ఒక కారణమైతే.. మేకప్ మరో కారణం. వినడానికి వింతగా ఉన్నా.. నా వరకు అది చాలా పెద్ద విషయం. మలయాళ సినిమాల్లో చేసేటప్పుడు మేకప్ వేసుకోవడం వెంటనే అయిపోతుంది. చాలా లైట్‌గా, సహజంగా వేస్తారు. యాక్టింగ్ చేసేటప్పుడు కూడా పూర్తి స్వేచ్ఛ ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ, టాలీవుడ్‌లో స్వీయ జాగ్రత్తలు చాలా తీసుకోవాలి. తెరపై ఎలా కనిపిస్తామా.. అని ఎప్పుడూ చూసుకుంటూ ఉండాలి. ఎక్కువ మేకప్ వేస్తారు. షాట్ చేస్తున్నప్పుడు కూడా మేకప్‌ను చెక్ చేసుకోవాలి. ఇది సౌకర్యానికి పూర్తి విరుద్ధం. చర్మం, ముఖంపై ఏదో ఉన్నట్లు అనిపిస్తుంటుంది' అని చెప్పారు. ప్రస్తుతం ఆమె తెలుగులో నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఇది రానుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా అత్యంత భారీ బ్జడెట్‌తో రూపొందుతోంది. దీనితో పాటు శర్వానంద్‌తోనూ ఓ చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా మూన్గ్ ÷న్ పిక్చర్స్ పతాకంపై రానున్న సినిమాలోనూ ఈమెను ఓకే చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమా చిత్రీకరణ జూన్‌లో ప్రారంభం కానుంది.

# పగ..ప్రతీకారం..కృష్ణమ్మ మూవీ




జయాపజయాలతో సంబంధం లేకుండా వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు సత్యదేవ్. కానీ, కొన్నాళ్లుగా ఆయన నుంచి వచ్చిన ఏ సినిమా హిట్టు మాట వినిపించలేకపోయింది. దీంతో ఈసారి విజయమే లక్ష్యంగా 'కృష్ణమ్మ'తో బాక్సాఫీస్ బరిలో అడుగు పెట్టారు. దీనికి ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం.. పాటలు, ప్రచార చిత్రాలు ఆకట్టుకునేలా ఉండటంతో ప్రేక్షకుల చూపు ఈ సినిమాపై పడింది. అనాథలైన భద్ర (సత్యదేవ్), శివ (కృష్ణ బూరుగుల), కోటి (లక్ష్మణ్ మీసాల) చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. చిన్నతనంలోనే జైలు జీవితం గడిపిన శివ బయటకొచ్చాక ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకుని జీవనం సాగిస్తుంటాడు. భద్ర, కోటి మాత్రం గంజాయి స్మగ్లింగ్ చేసి పొట్ట నింపుకొంటుంటారు. వీళ్లంతా తమకంటూ ఓ కుటుంబం ఉండాలని ఆశ పడతారు. ఈ క్రమంలోనే మీనా తో శివ ప్రేమలో పడతాడు. ఆమె భద్రకు రాఖీ కట్టడంతో తనూ ఆమెను సొంత చెల్లిగా చూడటం మొదలు పెడతాడు. ఆ తర్వాత స్మగ్లింగ్ వంటి తప్పుడు పనులు మానేసి ఆటో నడుపుతూ సొంత కాళ్లపై నిలబడే ప్రయత్నం చేస్తాడు భద్ర. అయితే ఓసారి మీనా తల్లి ఆపరేషన్‌కు రూ.2లక్షలు అవసరమైతే.. ఆ డబ్బు సంపాదించడం కోసం భద్ర, శివ, కోటి తప్పనిసరి పరిస్థితుల్లో గంజాయి స్మగ్లింగ్ చేయడానికి సిద్ధపడతారు. అలా వాళ్లు పాడేరు నుంచి వైజాగ్‌కు గంజాయి తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోతారు. సరిగ్గా అప్పుడే వాళ్లు అనుకోకుండా ఓ యువతి హత్యాచారం కేసులోనూ ఇరుక్కుంటారు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్యాచారానికి గురైన అమ్మాయి ఎవరు? ఈ కేసు ఏమిటన్నది తెలియకుండానే దాన్ని భద్ర, కోటి, శివ తమపై వేసుకోవడానికి కారణమేంటి? కేసు గురించి తెలిశాక ఈ ముగ్గురు ఏం చేశారు? శివని పెళ్లి చేసుకోవాలని ఎదురు చూస్తున్న మీనా ఏమైంది? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి.

స్నేహంతో ముడిపడి ఉన్న ప్రతీకార కథ ఇది. బలమైన భావోద్వేగాలతో రా రస్టిక్ కోణంలో సాగుతుంది. అయితే ఈ అసలు కథలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్లడానికి దర్శకుడు చాలా సమయమే తీసుకున్నాడు. ఒకరకంగా ప్రథమార్ధమంతా సాగతీత వ్యవహారమే. అడవిలో జరిగే ఓ హత్యతో సత్యదేవ్ పాత్రను పరిచయం చేస్తూ.. కథను ఆరంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత భద్ర, శివ, కోటిల గతాన్ని చూపిస్తూ నెమ్మదిగా సినిమాని ముందుకు నడిపించాడు దర్శకుడు. వీళ్ల ముగ్గురి స్నేహం, మీనాతో శివ ప్రేమలో పడటం.. మొదట్లో వీళ్ల మధ్య జరిగే చిన్న చిన్న గొడవలు.. ఆఖరికి వాళ్లంతా ఓ కుటుంబంలా కలిసిపోవడం.. అంతా రొటీన్ వ్యవహారంలా సాగుతుంది. ఈ మధ్యలో హీరోకి ఓ చిన్న లవ్‌ట్రాక్ తగిలించే ప్రయత్నం చేశారు దర్శకుడు. కానీ, అదీ ఏమాత్రం మెప్పించదు. విరామానికి ముందు భద్ర తన మిత్రులతో కలిసి గంజాయి స్మగ్లింగ్‌కు సిద్ధమవడం.. దాన్ని తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోవడం.. అదే సమయంలో అనుకోకుండా ఓ హత్యాచారం కేసును తమపై వేసుకోవడంతో అసలు కథ మొదలవుతుంది. ఇక్కడి నుంచి ద్వితీయార్ధమంతా సీరియస్ టోన్‌లో సాగిపోతుంది. హత్యాచారానికి గురైన యువతి ఎవరన్నది తెలిశాక భద్ర, కోటి, శివ పోలీసులపై తిరగబడే సన్నివేశాలు ఆసక్తిరేకెత్తిస్తాయి. పోలీసులు వాళ్లని చిత్రహింసలకు గురి చేసి బలవంతంగా ఆ కేసును ఒప్పించే సీక్వెన్స్ 'జైభీమ్', 'విచారణ' చిత్రాల్ని గుర్తు చేస్తుంది. భద్ర, కోటి జైలు నుంచి బయటకు వచ్చాక చేసే వరుస హత్యలు థ్రిల్లింగ్‌గా ఉంటాయి. ముగింపు ఊహలకు తగ్గట్లుగా ఉన్నా.. పతాక సన్నివేశాలు

# సుహాస్ కొత్త సినిమా..గొర్రె పురాణం

టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇటీవలే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్నవదనం సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సరికొత్త కథా, కథనాలతో వచ్చిన ఈ రెండు సినిమాలు కూడా మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు మరో వినూత్న కథతో ఆడియన్స్ ముందుకు రానున్నాడు సుహాస్. అదే గొర్రె పురాణం. బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా నుండి తాజాగా టీజర్ విడుదల చేశారు మేకర్స్. వినూత్న కథతో వస్తున్న ఈ టీజర్ చాలా కొత్తగా ఉంది. ఇప్పుడొక మీకొక బ్రేకింగ్ న్యూస్.. ఒక గ్రామంలో రెండు వర్గాల మధ్య ఒక గొర్రె చిచ్చు పెట్టింది. అనే వాయిస్ ఓవర్ తో స్టార్ట్ అయ్యింది ఈ టీజర్. తరువాత.. ఆ గొర్రె మాది అంటే మాది అని అంటూ హిందూ, ముస్లింలు వాదించుకుంటారు. అలా చిన్నగా మొదలైన గొడవ గ్రామ సమస్యగా మారుతుంది. ఇక సుహాస్ జైల్లో ఖైదీలా కనిపించారు. మరి సుహాస్ కి ఆ గొర్రె పిల్లకి ఏమైనా సంబంధం ఉందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ టీజర్ తో సినిమాపై మంచి ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. మరి మరో కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్నిస్ సాధిస్తుందో చూడాలి.




# రవితేజ వారసుడు మాధవ్ హీరోగా.. మిస్టర్ ఇడియట్

మాస్ మహారాజ్ రవితేజ వారసుడు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్' ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజేఆర్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జె జే ఆర్ రవిచంద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 'పెళ్లి సందడి' చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. తాజాగా శుక్రవారం 'మిస్టర్ ఇడియట్' చిత్రం టీజర్ ను రవితేజ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఈ టీజర్ ను చూస్తే.. ధృవ ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజీలో చదివే సత్య (హీరోయిన్ సిమ్రాన్ శర్మ) కాలేజ్ టాపర్. ఆమె డిజైన్ గీస్తే ది బెస్ట్ గా నిలవాల్సిందే. కాలేజ్ లో సత్య మెరిట్ ను బీట్ చేయడం ఎవరి వల్లా కాదు. అలాంటి టైమ్ లో కాలేజ్ లో అడుగు పెడతాడు హీరో (మాధవ్). సత్యను న గుణింతంతో పిలుస్తూ సరదాగా టీజ్ చేస్తుంటాడు. హీరోయిన్ ను హీరో గుణింతంతో ఎందుకు పిలుస్తున్నాడు? అల్లరిగా సాగే వీరి స్నేహం ప్రేమగా ఎలా మారింది ? అనేది టీజర్ లో ఇంట్రెస్టింగ్ గా చూపించారు. ÷ూధవ్ రవితేజ లా ఎనర్జిటిక్ గా కనిపించాడు. స్టైలిష్ లుక్స్ తో పాటు పర్ ఫార్మెన్స్ లోనూ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'మిస్టర్ ఇడియట్' సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.





# వాస్తవ ఘటనల నింద

'హ్యాపీ డేస్, కొత్త బంగారు లోకం' చిత్రాల ఫేమ్ వరుణ్ సందేశ్ హీరోగా రూపొందిన చిత్రం 'నింద'. 'కాండ్రకోట మిస్టరీ' అన్నది ఉపశీర్షిక. ఆనీ, తనికెళ్ల భరణి, భద్రం, సూర్యకుమార్, ఛత్రపతి శేఖర్ ఇతర పాత్రల్లో నటించారు. ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ రాజేష్ జగన్నాథం స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. ఈ చిత్రం నుంచి వరుణ్ సందేశ్ పాత్ర ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకనిర్మాత రాజేష్ జగన్నాథం మాట్లాడుతూ"వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందిన చిత్రం 'నింద'. ఇప్పుడు ప్రేక్షకులు రెగ్యులర్ సినిమాల కంటే కంటెంట్, కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలనే ఎక్కువగా ఆదరిస్తున్నారు.

ఈ కోవలోనే మా 'నింద' రూపొందింది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ఈ నెల 15న మా సినిమా టీజర్‌ను విడుదల చేస్తాం" అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: సంతు ఓంకార్, కెమెరా: రమీజ్ నవీత్.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.No.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.